చిరుద్యోగులపై టీడీపీ కత్తి

×ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తాం. లేని పక్షంలో రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం₹ అని చంద్రబాబు తోపాటు కూటమి నేతలు ఎన్నికల్లో ఊదరగొట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల కల్పన వది లేసి ఆ పార్టీ నాయకులు చిరుద్యోగులను తొలగిస్తు న్నారు. ముందుగా వలంటీర్లు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులపై ప్రతాపం చూపారు. తాజాగా వీవోఏ లపై పడ్డారు. తమకు అనుకూలంగా లేని వారిని తొల గించి తమ పార్టీ వారిని నియమించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న తమను అకారణంగా తొలగించడంపై చిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. –చిల్లకూరు



- ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామన్నారు
- ఉన్న వారిని తొలగిస్తున్నారు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు

చిల్లకూరు మండలంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు, జేఈలు మొత్తం 24 మందిని తొలగించారు. అంతకు ముందే వలంటీర్లను తొలగించేలా చర్యలు చేపడ తారని తెలియడంతో వారు రాజీనామాలు చేశారు. ఇప్పటి వరకు వారిని కొనసాగించాలా, తొలగించాలా అనే విషయంపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వలేదు. తాజాగా వీవోఏలను తొలగిస్తున్నారు. వీవోఏలకు కనీస వేతనాలు కూడా ఇవ్వడం లేదు. అయినా వారు గ్రామాల్లో ఉండే సంఘం సభ్యు లను సమీకృతం చేసుకుని సకాలంలో రుణాలు ఇప్పించి, వాటిని తిరిగి బ్యాంకులకు చెల్లించేలా కీలకంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా వారిని (వీవోఏ)లను తొలగించేందుకు సంఘమిత్ర, ఏపీఎంలపై టీడీపీ నేతలు ఒత్తిడి తీసుకువస్తు న్నారు. తీర్మానాలు చేయకుండానే వారిని తొలగి స్తున్నారు. ఇందులో భాగంగా తొలి విడతలో చిల్ల కూరు మండలంలోని వగరలి, వల్లిపేడు, బల్లవోలు గ్రామాల్లోని వీవోఏలను తొలగిస్తు న్నట్టు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. దీనిపై వీవో ఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఎన్నో ఏళ్లుగా ఎలాంటి తప్పులు చేయకుండా పనులు చేసుకుపోతున్నామని, తమకు నచ్చిన వారిని నియమించుకునేందుకు మమల్ని తొలగించడం ఏమటని ప్రశ్నిస్తున్నారు.

తీర్మానం చేయకుండానే తొలగించారు

నేను ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నాను. ఎంఏ వరకు చదువుకున్న నన్ను ఇక్కడి పొదుపు గ్రూపుల మహిళలు వీవోఏగా ఎన్నుకు న్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం రూ.3 వేలు జీతం ఇచ్చింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.8 వేలు ఇచ్చింది. ఇప్పుడు టీడీపీ నేతల ఒత్తిడి మేరకు కనీసం తీర్మానం చేయకుండానే తొలగిస్తున్నట్లు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. ఇది ఎంత వరకు న్యాయమో వారే చెప్పాలి.

– ఇంగిలాల శశికళ, వరగలి, వీవోఏ

ముగ్గురికి తీర్మానాలు అందించాం

సంఘబందాల సహాయకులుగా పని చేసే వారిపై స్థానికంగా ఉన్న వారి నుంచి ఫిర్యాదులు అందాయి. దీంతో ఆయా గ్రామాల్లో విచారణ చేపట్టాం. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బల్లవోలు, వరగలి, వల్లిపేడు గ్రామాల్లో వీవోఏలను తొలగించాం. వారికి తీర్మానాలు కూడా అందజేశాం.

– గున్నయ్య, ఏపీఎం

వెంకటగిరిలో 47 మంది తొలగింపు



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

వెంకటగిరి రూరల్: కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ నేతలు చిరుద్యోగు లపై కక్షసాధింపులకు దిగారు. వెంకటగిరి నియోజ వర్గంలో 47 మంది ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిం చారు. వెంకటగిరిలో 8 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహించకుండా ఇబ్బందులకు గురిచే శారు. బాలాయపల్లి మండలంలోని కడగుంట, కాట్రగుంట, సిద్దాగుంట, పెరిమిడి, నిడిగల్లు, భైరవరం, పిగిలాం, గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించారు. రాపూరు మండలంలో 15 మందిని, డక్కిలి మండలంలో 19 మందిని తొలగించారు. కలువాయి మండలంలో ఐదుగురు ఫీల్డ్ అసిస్టెం ట్ల కొరతు ఉంది. దీంతో ఉపాధి పనులు సక్రమంగా జరగడం లేదు.

తగ్గుముఖం పట్టిన పనిదినాలు

గత మే, జూన్ నెలల్లో ఉపాధి పనులు జోరుగా జరి గాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పచ్చనేతలు ఉపాధి సిబ్బంది, అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి పనులు జరగకుండా అడ్డుకు న్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేశారనే నెపంతో ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించ డంతో కొన్ని గ్రామాల్లో పనులు నిలిచిపోయాయి. అంతేగాక టీడీపీకి అనుకూలంగా ఉన్న కింది స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఉపాధి హామీ పథకం పనుల్లో నాణ్యత లోపిస్తోంది. అలాగే ఇళ్ల వద్ద ఉన్న వారికి కూడా మస్టర్లలో హాజరు చూపి ప్రభుత్వ నిధులను స్వాహా చేసేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

వెంకటగిరి నియోజకవర్గంలో జాబ్‌కార్డులు, కూలీల వివరాలు...

మండలం	జాబ్‌కార్డు	కూలీల సంఖ్య	జూన్‌లో కూలీలు	జూలైలో..	ఆగష్టులో..
వెంకటగిరి	7700	14684	2607	2378	1529
డక్కిలి	8867	14762	3599	3088	2402
బాలాయపల్లి	11596	25867	3568	2465	1875
రాపూరు	12286	15430	56222	20376	1530
సైదాపురం	8600	15865	3864	32568	2784
కలువాయి	8858	14598	2546	845	581

క్లుప్తంగా

ఎన్‌సీసీ విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న విజయకుమార్‌రెడ్డి

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్‌లో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు యం.దు ర్గాభవాని, వి.భానుప్రకాష్ ముంబయిలో 18 నుంచి 29 వరకు జరిగిన జాతీయస్థాయి ఎన్‌సీసీ శిబిరంలో పాల్గొని ప్రతిభ చూపారు. ఇందులో వారు వివిధ అంశాల్లో గెలుపొంది ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వారిని సోమవారం కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ మల్లికార్జునరెడ్డి అభినందించారు.

వాకాడుకు 50 గోకులం యూనిట్లు

వాకాడు: మండలానికి 50 గోకులం యూనిట్లు మంజూరయ్యాయని పశువైద్యశాల ఏడీ రమణయ్య తెలిపారు. పాడిపరిశ్రమను అభి వృద్ధి చేసే క్రమంలో గోకులం షెడ్లను ప్రభు త్వం ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తుందని వెల్లడించారు. వాకాడు మండలానికి 50, చిట్ట మూరుకు 25 గోకులం యూనిట్లు మం జూరైనట్టు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న రైతులు తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

వెంకటగిరి రూరల్: ఆంధ్రా క్రికెట్ అసోసియే షన్ ఆధ్వర్యంలో పట్టణంలోని తారకరామా క్రీడా ప్రాంగణంలో సౌత్ జోన్ సీనియర్ విభాగం క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరు గుతున్నాయి. సోమ వారం చిత్తూరు, అనంత పురం జిల్లాల జట్లు తలపడ్డాయి. చిత్తూరు జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 86.3 ఓవర్లకు 414 పరుగులు చేసింది. 8 వికెట్లు కోల్పోయింది. ఈ జట్టులో శశాంక్ శ్రీవత్స 107, దినేష్‌వర్మ 84, కెఎస్ పృథ్వీరాజ్ 46 పరు గులు చేశారు. మంగళవారం కూడా అనంతపురం- చిత్తూరు జట్ల మధ్య ఆట కొన సాగనుంది.

లైంగిక దాడిపై సీడీపీవో విచారణ

నాయుడుపేట టౌన్: నాయుడుపేట పట్టణం లో ఆక్వేరియం దుకాణ యాజమాని బాలికపై లైంగిక దాడి చేసిన సంఘటనపై ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరి సోమవారం విచా రణ చేపట్టారు. పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి సీఐ శ్రీనివాసరెడ్డిని కలిసి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. బాలిక, తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ ఘటనపై ఉన్నాతాధికారు లకు నివేదించనున్నట్టు ఆమె తెలిపారు.

పాముకాటుతో యువకుడికి అస్వస్థత

చిల్లకూరు: తీర ప్రాంతంలోని చింతవరం గ్రామానికి చెందిన ఓ యువకుడు సోమవారం పాము కాటుతో యువకుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన రాకేష్ ఇంటి వద్ద ఉండగా పాము కాటు వేసింది. అతన్ని కుటుంబ సభ్యులు వెంటనే పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ పనిచేస్తున్న వైద్యుడు తిక్కవరంలో జరుగుతున్న వైద్య శిబిరంలో ఉండగా విధి నిర్వహణలో ఉన్న స్టాఫ్ నర్సు వైద్యుడు పాల్ జాన్సన్ సలహా మేరకు ప్రథమ చికిత్స చేసి గూడూరు ఏరియా ఆస్పత్రికి వెళ్లాలని సూచిం చారు. అతన్ని గూడూరులోని ఒక ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందు తున్నాడు. పాము కాటుకు గురైన యువకుడి కుటుంబ సభ్యులు మాత్రం చింతవరం పీహె చ్‌సీలో వైద్యుడు లేకపోవడంతోనే యువకుడు అస్వస్థతకు గురైనట్లు ఆరోపిస్తున్నారు. దీనిపై విచారణ చేయాలని పట్టుబడుతున్నారు.

10న ఆదిశంకరలో జాబ్ మేళా

గూడూరు రూరల్: గూడూరు పట్టణ సమీపం లో ఉన్న ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాల ఆవర ణలో 10వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తు న్నట్లు ప్రిన్సిపాల్ జే మురగదాస్ తెలిపారు. తిరుపతి జిల్లాలోని వివిధ పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. ఇం దులో భాగంగా 7 నుంచి 10వ తరగతి వరకు, డిప్లొమా, బీటెక్, బీఈ, డిగ్రీ, పీజీ, ఎంబీఏ, ఎం సీఏ పూర్తి చేసిన వారితో పాటు ఫెయిల్ అయిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బయోడేటా, ఆధార్ కార్డు తీసుకురావాలని, ఆది శంకర ఇంజినీరింగ్ కళాశాల బస్సుల్లో జాబ్ మేళాకు రావొచ్చని తెలిపారు. ముత్తుకూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, రాపూరు, పొదలకూరు, నెల్లూరు, గూడూరు నుంచి ఉదయం 7 గంటలకు బస్సులు బయలు దేరుతాయని పేర్కొన్నారు. వివరాలకు 9248748405, 9248748428లో సంప్రదిం చాలని సూచించారు.

పక్కాగా సామాజిక తనిఖీలు

డక్కిలి: ఉపాధి పనులపై సామాజిక తనిఖీలను పక్కాగా చేపడతామని డీఆర్పీ శంకర్ తెలిపారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో సోమవారం 2023–24లో చేసిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 1,432 పనులు చేసి నట్టు తెలిపారు. వీటికి రూ.11,95,68,000 ఖర్చు చేసినట్టు వెల్లడించారు. ఇందులో కూలీల కు రూ.9,88,61,000 చెల్లించినట్టు, మెటీరియల్ కు రూ.1,71,23,000 ఖర్చు చేసినట్లు వివరిం చారు. ఈ పనులపై సామాజిక తనిఖీ బృందం మంగళవారం నుంచి విచారణ చేపడుతుందని తెలిపారు. అనంతరం నివేదికలను ప్రజావే దికలో వెల్లడిస్తారమని తెలిపారు. పీఆర్ ఏఈఈ చంద్రశేఖర్, ఏపీవో లక్ష్మీనారాయణ, ఈసీ దామోదర్‌రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు షఫీ, గిరి, సరిత, బీఎఫ్‌టీ శివయ్య పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల నిరసన

- ఉచిత ఇసుక ఎక్కడ దొరుకుతుందో చెప్పాలని డిమాండ్
- పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు

గూడూరు రూరల్: ఇసుక ఉచితంగా ఎక్కడ దొరు కుతుందో చెప్పాలని భవన నిర్మాణ కార్మికులు ప్రశ్నించారు. వారు సోమవారం సీపీఎం నాయ కులతో కలిసి గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అంతకుముందు వారు పట్ట ణంలో ర్యాలీ చేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుకను ఉచితంగా ఇస్తామని ప్రకటించిందని తెలిపారు. రెండు నెలలైనా చర్యలు తీసుకోకపోవడం తో ఇసుక దొరకడం లేదన్నారు. పనులు లేక వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు పస్తులతో కాలం గడపాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయకుండా సూళ్లూరుపేట, వెంక టగిరి ప్రాంతాల్లో స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేశార ని, అక్కడి నుంచి ఇసుకను తెచ్చుకోలేక భవనాల యజమానులు పనులు మానేస్తున్నారని తెలిపారు. గూడూరు నియోజకవర్గంలోని చిట్టమూరు, వాకాడు, కోట మండలాల్లో ఇసుక రీచ్‌లను ప్రారంభించి ఉచి తంగా అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కిరణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆయన మాట్లాడుతూ త్వరలోనే బాలిరె డ్డిపాళెం వద్ద ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపకులు నుట్టా శంక రయ్య, నాయకులు జోగి శివకుమార్, శేఖరాచారి, మధు, ఎస్డీ రఫీ, బండి క్రిష్ణయ్య, నాగేంద్ర, సజాద్, బాబు, బీవీ రమణయ్య, సురేష్, అడపాల ప్రసాద్, చంద్రయ్య పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం



కోట: చిట్టేడులో ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది

కోట: తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధి స్తుందని చిట్టేడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చిట్టేడులో అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది సోమవారం ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్లు కవిత, మేరీ పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: తల్లి పాలు బిడ్డకు ఎంతో మేలని అంగ న్‌వాడీ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం సైదాపురం లో తల్లి పాల విశిష్టతపై ర్యాలీ నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలన్నారు.



సైదాపురంలో ర్యాలీ..



వాకాడు: ర్యాలీ చేస్తున్న వైద్యులు, అంగన్‌వాడీలు

వాకాడులో..

వాకాడు: తల్లిపాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని నిడిగు ర్తి వైద్యశాల మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ తెలిపారు. నిడిగుర్తి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతపై మహిళలకు అవగాహన కల్పించారు. పుట్టిన శిశువుకు 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్యుడు శశికుమార్, హెల్త్ సూపర్‌వైజర్ సలోమి, అంగన్‌వాడీ సిబ్బంది గంగమ్మ, చెంచమ్మ, ఆశా కార్యకర్త ఆదిలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయండి



మృతుని కుటుంబ సభ్యులతో చర్చిస్తున్న జిల్లా

- పీహెచ్‌సీలో సేవలందకే వ్యక్తి మృతి
- రోడ్డుపై బైఠాయించిన ప్రజా సంఘాలు
- రంగంలోకి అధికారులు.. ఆందోళన విరమణ

సైదాపురం: పీహెచ్‌సీలో సకాలంలో వైద్య సేవలు అందక సైదాపురం దళితవాడకు చెందిన మల్లారపు వీరరాఘవయ్య(49) ఆదివారం మృతి చెందిన విషయం విదితమే. దీనిపై మృతుని బంధువులు, ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో సైదాపురం లోని ఆస్పత్రి కూడలిలో ఉన్న క్రాస్ రోడ్డుపై రెండో రోజు సోమవారం కూడా ఆందోళన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, 2 ఎకరాల భూమి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై శాఖాపర మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అం తముందు మృతుని కుటుంబ సభ్యులు పీహెచ్‌సీ వద్ద ఆందోళన చేపట్టేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఐ డీఎస్ విజయ్‌కు మార్ అక్కడికి చేరుకుని వైద్యులు జనార్దన్‌రావు, శ్రావణితో మాట్లాడారు. రోగులకు ఇబ్బంది కలుగు తుందని, ఆందోళన చేపట్టవద్దని చెప్పడంతో ఆం దోళనకారులు వారు వెళ్లిపోయారు. అనంతరం ఆస్పత్రి కూడలి వద్ద ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ప్రోగ్రామ్ అధికారి పీఎల్ దయాకర్ అక్కడికి చేరుకుని మృతుని బంధువులు, ప్రజా సంఘాల నేతలతో చర్చించినా ఫలితం లేదు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించారు. వారికి ఎమ్మార్పీస్ నాయకు లతో పాటు రైతు కూలీ సంఘం నేతలు మద్దతు ప్రకటించారు. దీంతో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, సీఐ విజయకృష్ణ అక్కడికి చేరుకుని చర్చించారు. డిమాండ్లను ఉన్నతాధికారులకు తెలిపి న్యాయం జరిగేలా చూస్తామని, వైద్య సిబ్బందిపై కూడా చర్యలు తీసుకుని బదిలీ చేస్తామని హామీ ఇవ్వడం తో ఆందోళనకారులు ఆందోళనను విరమించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు ఆందోళన చేయడంతో వాహనాల రాకపోక లకు అంతరాయం ఏర్పడింది.

శ్మశానానికి స్థలం కేటాయించండి

గూడూరు రూరల్: గూడూరు రెండవ పట్టణ పరి ధిలోని జగనన్న కాలనీ, గాంధీనగర్, టిడ్కో ఇళ్లు, ఇందిరానగర్ ప్రాంతాల వారికి శ్మశానం కోసం స్థలం కేటాయించాలని స్థానికులు కోరారు. వారు సోమవారం సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ కాలేషాతో కలిసి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆయా కాలనీల్లో సుమారు 500 కుటుంబాలు నివాసం ఉంటున్నట్టు తెలిపారు. ఎవ రైనా మృతి చెందితే అంత్యక్రియలు చేసేందుకు అవకాశం లేదని పేర్కొన్నారు. గాంధీనగర్ ప్రాం తంలో ఉన్న ప్రభుత్వ భూమిలో శ్మశానానికి స్థలం కేటాయించాలని కోరారు. నాయకులు సీహెచ్ ప్రభాకర్, ముస్లిం నాయకులు సుభాన్, నజీర్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న ప్రగతి సంస్థ ప్రతినిధులు

గూడూరు రూరల్: ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల్లో జీవన ప్రమాణాలు పెంపొందించేందుకే డాక్టర్ సీఆర్ రెడ్డి ఆరోగ్య సంజీవని కార్యక్రమం కింద ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందజేస్తున్నట్టు ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ తెలి పారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రి ఆవరణలో సోమవారం ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు నెలకు సరి పడా సరుకులు అందజేశారు. ఆయన మాట్లా డుతూ ప్రముఖ వైద్యులు జానర్దనరెడ్డి, రోహిణి ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆరోగ్య సంజీవని కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ షరీనా, డాక్టర్ రవికు మార్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సురేష్‌రెడ్డి, రామక్రిష్ణ, శ్యామ్, వెంకటేశ్వర్లు, శ్రీను, పెంచ లయ్య, నాగరాజు, మునిప్రసాద్ పాల్గొన్నారు.

జాబ్ కార్డులున్న వారికి ఉపాధి పనులు కల్పించాలి

నాయుడుపేట టౌన్: గ్రామాల్లో జాబ్‌కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీ వో ప్రేమ్‌రాజ్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన సోమవారం చిగురుపాడు, తిమ్మాజి కం డ్రిగ గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కూలీలకు రోజుకు రూ.300 వేతనం లభించేలా పనులు చేయించాలని సిబ్బందికి సూచించారు. పంచాయతీ కార్యదర్శి కిరణ్ యాదవ్, ఫీల్డ్ అసిస్టెం ట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

వాకాడు: మండలంలోని తిరుమూరులో శిథిలావ స్థలో ఉండి ఇటీవల వెలుగు చూసిన చోళుల కాలం నాటి పురాతన మహా విష్ణువు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని గూడూరు నియోజకవర్గం బీజేపీ నాయకుడు పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి తెలిపారు. ఆయన సోమవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ ఆలయ ప్రాశస్త్యాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పూర్వ వైభవానికి కృషి చేస్తామన్నారు.

గేదెను ఢీకొని అప్పాచీ కార్మికుడి మృతి

దొరవారిసత్రం: మండలంలోని మానేరి గ్రామ సమీపంలో సోమవారం రాత్రి అకస్మాత్తుగా రోడ్డు మీదకు వచ్చిన గేదెను బైక్ ఢీకొనడంతో అప్పాచీ కార్మికుడు మదనంబేటి మురళీ(38) మృతి చెం దారు. స్థానికుల కథనం మేరకు... సింగనాలత్తూరు గ్రామానికి చెందిన మురళీ తడ మండలం మాం బట్టు వద్ద ఉన్న అప్పాచీ కంపెనీలో పనిచేస్తు న్నాడు. సోమవారం విధులు ముగించుకుని బైక్‌లో ఇంటికి బయలుదేరాడు. మానేరి వద్ద ఉన్నట్టుండి గెదె అడ్డు రావడంతో బైక్ వేగంగా ఢీకొంది. మురళీ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృత దేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని వినతి



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న ప్రభాకర్

చిల్లకూరు: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులను అన్యాయంగా తొలగించడం దారుణ మని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని భారత కిసాన్ మోర్చా యూనియన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన సోమవారం గూడూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కిరణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ప్రారంభమైన ప్పటి నుంచి ప్రతి ఏటా పనులపై సోషల్ ఆడిట్ నిర్వ హిస్తున్నారని తెలిపారు. అందులో వారిపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని రుజువు చేసుకునేందుకు సమయం ఇవ్వడంతో పాటు వారు చేసిన తప్పిదా లకు అపరాద రుసుము విధించేవారని తెలిపారు. నేడు అధికార పార్టీకి చెందిన నాయకులు గ్రామాల్లో తమకు అనుకూలంగా ఉండే వారిని నియమించుకు నేందుకు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారని ఆరోపిం చారు. అందులో ఎలాంటి ఆరోపణలు లేని వారిని సైతం తొలగిస్తున్నారని తెలిపారు. టెక్నికల్ అసిస్టెం ట్లను, జూనియర్ ఇంజనీర్లు ఐదుగురిని తొలగిం చడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. తొలగించిన వారిని వెంటనే పనిలోకి తీసునేలా ఉన్నతాధికారు లతో మాట్లాడాలని కోరారు.

మత్స్యకారులపై ఆగని దాడులు

- ఇద్దరిపై కత్తులతో దాడి చేసిన తమిళ జాలర్లు

వాకాడు: గత 20 ఏళ్లుగా తమిళనాడుకు చెందిన మెక నైజ్డ్ బోట్ల మత్స్యకారుల చేతిలో ఆంధ్రా మత్స్య కారులు దాడులకు గురవుతూనే ఉన్నారు. సోమవా రం ఆంధ్రా, తమిళనాడు సరిహద్దులో తమిళనాడుకు చెందిన జాలర్లు కత్తులతో దాడి చేసి ఇద్దరు చిన్న బోటు మత్స్యకారులను తీవ్రంగా గాయపరిచారు. తూపిలిపాళెం మత్స్యకారులు మాట్లాడుతూ ఇటీవల హద్దులు దాటి వేట సాగిస్తున్న పొరుగు రాష్ట్రాల మెక నైజ్డ్ బోట్లను కోట మండలం గోవిందుపల్లి సముద్ర తీరంలో అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ విషయమై ఇరు ప్రాంతాల మత్స్యకార పెద్దలతో చర్చించి, ఇక్కడికి వేటకు రామని చెప్పడంతో వారిని విడిచి పెట్టినట్లు చెప్పారు. ఇలా అనేకసార్లు ఒప్పం దాలు జరిగినప్పటికీ వారు దాడులు చేస్తూనే ఉన్నారని తెలిపారు. ఇటీవల వాకాడు మండలం తూపిలిపాళెంలో ఆంధ్రా, తమిళనాడు చెందిన చిన్న బోట్ల మత్స్యకారులు చర్చించినట్లు తెలిపారు. కరైకల్, కడలూరు, పాండిచ్చేరి, నాగపట్నం ప్రాం తాల పెద్ద బోట్లను హద్దు దాటి రాకుండా అడ్డుకో వాలని తీర్మానించినట్లు చెప్పారు. సోమవారం తమిళ నాడు, ఆంధ్రా సరిహద్దు వద్ద ఇద్దరు చిన్నబోట్ల మత్స్యకారులను తమిళ జాలర్లు కత్తులతో నరికి తీవ్రంగా గాయపరిచారన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తూపిలిపాళెం, కొండూ రుపాళెం మత్స్యకారులు విన్నవించారు.

కొలతల ప్రకారం ఉపాధి పనులు చేయాలి

డక్కిలి: ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలని ఏపీడీ వరప్రసాద్ ఆదేశించారు. ఆయన సోమవారం దగ్గవోలు, కేబీపల్లి గ్రామాల్లో జరు గుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూలీలు ప్రతి రోజూ 4 గంటలు తప్పనిసరిగా పని చేయాలన్నారు. జాబ్‌కార్డు కలి గిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు మస్టర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్యారు. అనంతరం ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు. ఏపీవో లక్ష్మీనారా యణ, ఈసీ దామోదర్‌రాజు, పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

పెళ్లకూరు: ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాల మేరకు ఉపాధి హామీ పనులు చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీ వో అన్నపూర్ణారావు తెలిపారు. ఆయన సోమవారం దిగువచావలిలో చేపట్టిన ఉపాధి పనులను పరిశీ లించారు. కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. వ్యవసాయ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మస్టర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసి కూలీలకు సకాలంలో వేతనాలు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు.

ఆక్రమణలను అడ్డుకోవాలని వినతి



నిరసన తెలుపుతున్న బాధితులు

కోట: గూడలి పంచాయతీ పరిధిలోని టీటీడీ కల్యాణం మండపం వద్ద అరుంధతి వాడ వాసులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను కొందరు ఆక్ర మించుకుని నిర్మాణాలు చేపడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. వారు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర సన తెలిపారు. వారు మాట్లాడుతూ గతంలో 38 మంది అరుంధతివాడ వాసులకు ప్రభుత్వం ఇం టి స్థలాలకు పట్టాలు మంజూరు చేసిందన్నారు. విద్యానగర్‌కు చెందిన కొందరు ఆ స్థలాలను ఆక్ర మించి నిర్మాణాలు చేపడుతున్నారని వాపో యారు. విచారించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం డీటీ మల్లికార్జున్‌కు వినతి పత్రం అం దజేశారు.

తహసీల్దార్లు బాధ్యతల స్వీకరణ



గీతావాణి

నాయుడుపేట టౌన్: నాయుడుపేట తహసీల్దార్‌గా పి.గీతావాణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె పల్నాడు జిల్లా దాచేపల్లి మం డలంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆమె గతంలో సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయంలో పనిచేశారు. ఆమెకు డీటీ ఎం రాజేంద్ర స్వాగతం పలికారు.

ఓజిలిలో..



పద్మావతి

ఓజిలి: మండల తహసీల్దార్‌గా పద్మావతి సోమవారం బాధ్య తలు చేపట్టారు. ఆమె కోట మండలంలో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఆమె మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్క రిస్తామన్నారు.

రాపూరులో..



శ్యాంసుందర్‌రాజ

రాపూరు: రాపూరు తహసీల్దా ర్‌గా శ్యామ్‌సుందర్‌రాజ సోమవారం బాధ్యతలు స్వీక రించారు. ఆయన ఎన్నికల నిమిత్తం పల్నాడు జిల్లా పిడు గురాళ్ల తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఎన్నికల అనంతరం ఇక్కడికి బదిలీ అయ్యారు. ఆయన మాట్లాడుతూ గతంలో రాపూరు ఆర్ఐగా, డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచే శానని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమ స్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతాన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి (సైదాపురం): వెంకటగిరి తహసీల్దార్‌గా మునిలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె బాపట్లలోని బట్టిప్రోలు తహసీల్దార్ పనిచేస్తూ బది లీపై ఇక్కడికి వచ్చారు. ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.